మహిళ ఆత్మహత్య

నడికూడ, అక్టోబర్ 23 : పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన వరికోల్ గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏసురెడ్డి మొగిలి భార్య సమ్మక్క (55) వ్యవసాయ పనులు చేసేది. కొంతకాలంగా మోకాళ్ల నొప్పులు, అస్తమాతో తీవ్రంగా బాధపడుతున్నది. ఈ క్రమంలో ఆమె బుధవారం తెల్లవారుజామున పురుగుల మందు తాగగా, గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం పరకాల ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమె అప్పటికే మృతిచెందిందని వైద్యులు తెలిపారు. ఆమె భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ క్రాంతికుమార్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

హసన్‌పర్తి, అక్టోబర్ 23 : అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని అనంతసాగర్ శివారులోని రాంగోపాల్ పౌల్ట్రీఫామ్‌లో రేషన్ బియ్యం ఉన్నట్లు సమాచారం వచ్చింది. ఈ మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్, పోలీసులు తనిఖీ చేసి 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. హనుమకొండకు చెందిన పౌల్ట్రీఫామ్ యజమాని వేనపల్లి రామారావుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు ఎస్సైల బదిలీ

సుబేదారి, అక్టోబర్ 23 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఎస్సైలు బదిలీ అయ్యారు. తరిగొప్పులలో పనిచేస్తున్న శ్వేత వరంగల్ పోలీసు కమిషనరేట్ సీసీఆర్బీ, కేయూసీలో పనిచేస్తున్న రాజేందర్ సీసీఆర్బీ, కేయూసీలో పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను సీసీఆర్బీకి బదిలీ చేశారు.

'ఐసెట్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి'

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 23 : ఐసెట్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని కేయూ ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. కామర్స్ విభాగం ప్రొఫెసర్, ఐసెట్ కన్వీనర్ నరసింహాచారి ఐసెట్-2024 ఖర్చుల కోసం రూ.99,50,000 స్టేట్ కౌన్సిల్‌కు ప్రతిపాదనలు పంపించారు. రూ.92,76,119 స్టేట్ కౌన్సిల్ ఐసెట్ ఖర్చులకు పంపించిందని, ఈ మొత్తాన్ని కేవలం 6 నెలల్లోనే ఖర్చు పెట్టినట్లు నరసింహాచారి చూపారన్నారు. అలాగే ఐసెట్ నిధుల గోల్‌మాల్‌పై పూర్తి విచారణ జరిపించాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. కేయూలో ఆయన మాట్లాడారు. ఐసెట్ నిధుల నుంచి నరసింహాచారి తన వ్యక్తిగత అకౌంట్లోకి రూ.29 లక్షలను బదిలీ చేసుకున్నారని, అంతేకాకుండా రూ.16 లక్షలను సెల్ఫ్ చెక్కులపై కన్వీనర్ అకౌంట్ నుంచి డ్రా చేసుకున్నారని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి
- కలెక్టర్ ప్రావీణ్య

వాలీబాల్ ఆడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

కమలాపూర్, అక్టోబర్ 23 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలికల విద్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-17 క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడల్లో 18 ఎంజేపీ బీసీ గురుకుల బాలికల విద్యాలయాల నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమన్నారు. ఎంజేపీ విద్యాలయాల్లో క్రమశిక్షణ, ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం విద్యాలయంలో బస చేసినప్పుడు చూసినట్లు గుర్తుచేశారు. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజీ, నిఖత్ జరీన్ లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో రాణించిన నిఖత్ జరీన్‌కు ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదన్నారు. అనంతరం 18 విద్యాలయాల క్రీడాకారులు ప్లాగ్ మార్చ్ చేశారు. జాతీయస్థాయి యోగాలో పాల్గొన్న విద్యార్థులు విన్యాసాలను ప్రదర్శించారు. కలెక్టర్ వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ నెల 29 వరకు ఈ క్రీడలు కొనసాగనున్నాయి. ఎంజేపీ గురుకులాల డిప్యూటీ డైరెక్టర్ రాంరెడ్డి, జిల్లా కన్వీనర్ వెంకటప్రసాద్, తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో బాబు, ప్రిన్సిపాల్స్ సౌజన్య, రవీందర్, మల్లయ్య పాల్గొన్నారు.

'నమస్తే' పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- బల్దియా అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి

వరంగల్, అక్టోబర్ 23 : నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ ఏకో సిస్టమ్) పోర్టల్‌ను సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లు సద్వినియోగం చేసుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో డీ స్లడ్జింగ్ ఆపరేటర్లు, సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు 'నమస్తే' అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లు, వర్కర్లు నమస్తే పోర్టర్లలో తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కేంద్రం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్డులు పొందడానికి అర్హులవుతారని తెలిపారు. స్వీయ రక్షణకు పీపీ కిట్లను అందజేస్తారన్నారు. 11420 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలు మూడు సంవత్సరాలకోసారి సెప్టిక్ ట్యాంక్‌లు శుభ్రం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. నమస్తే పోర్టర్‌లో నమోదు చేసుకున్న వారికి సెప్టిక్‌ట్యాంక్ వాహనం కొనుగోలుకు రూ.5లక్షలు సబ్సిడీ లభిస్తుందన్నారు. సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, ఆస్కీ ప్రతినిధి రాజ్‌మోహన్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, నరేందర్ పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

విద్యారంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు

- స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా

హనుమకొండ, అక్టోబర్ 23 : విద్యా రంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అంతకు ముందు సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారు విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో వేలాది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదివే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 27లోగా పెండింగ్‌లో ఉన్న రూ. 6,500కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని, హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని, వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రజా ప్రతినిధుల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కుంటి వేణు, శ్రీనివాస్, జిల్లా నాయకులు సురేశ్, మనోజ్, సంపత్, అఖిల్, వినయ్, నరేశ్, సాయి కాంత్, గణేశ్ పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్, అక్టోబర్ 23 : సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం డిమాండ్ చేశారు. బుధవారం కార్పొరేషన్ ఎదుట ఏఐటీయూసీ, టీఎంఆర్‌పీఎస్, బల్దియా జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు రూ.26 వేలు కనీస వేతనంగా చెల్లించాలన్నారు. విధి నిర్వహణలో మరణిస్తే వెంటనే కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, అంత్యక్రియల కోసం రూ.30 వేలు, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్‌కు వినతి పత్రం అందజేశారు. టీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, జేఏసీ గౌరవాధ్యక్షుడు వేల్పుల ధర్మరాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ధర్నాకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రఘు, బొక్క ఏలియా, షమీం, రమేశ్, మల్లయ్య, సురేందర్, ప్రశాంత్, దామోదర్, ఏలేందర్ పాల్గొన్నారు.

భువన్ యాప్ నమోదుపై డిప్యూటీ కమిషనర్‌లతో మాట్లాడుతున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

భువన్ యాప్‌లో అసెస్‌మెంట్లు నమోదు పక్కాగా చేయాలి

వరంగల్, అక్టోబర్ 23 : గ్రేటర్‌లోని ప్రతి అసెస్‌మెంట్‌ను భువన్ యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రతి రోజు 150 దరఖాస్తులను భువన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. 40 వేల అసెస్‌మెంట్లు లక్ష్యంగా ఉన్నాయన్నారు. ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలన్నారు. టీపీఎస్‌లు, వార్డు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

సుభాష్ మరణం తీరనిలోటు : దాస్యం

హసన్‌పర్తి, అక్టోబర్ 23 : సుభాష్ మరణం తీరనిలోటని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గత ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన భీమారంకు చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నాయకపు సుభాష్ దశదిన కార్యక్రమం భీమారంలోని డీవీఆర్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించారు. వినయ్‌భాస్కర్ సుభాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కిట్స్‌లో సంశోధిని-24 వాల్ ఆర్ట్ ఆవిష్కరణ

హసన్‌పర్తి, అక్టోబర్ 23 : కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫొటోగ్రాఫీ, మీడియా క్లబ్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్(సాక్) ఆధ్వర్యంలో టెక్నికల్ ఫెస్ట్ సంశోధిని-24 సందర్భంగా వాల్ ఆర్ట్‌ను ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌వోడీలు, డీన్‌లు, విభాగాధిపతులు నరసింహారావు, శ్రీలత, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కమలాపూర్, అక్టోబర్ 23 : మండలంలోని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రంలోని గ్రెయిన్ క్యాలిపర్ యంత్రాన్ని పరిశీలించారు. జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఉమారాణి, డీఆర్డీవో నాగపద్మజ, తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో బాబు, సివిల్ సప్లయ్ డీటీలు నాగేంద్రప్రసాద్, రమేశ్, ఏవో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

వేలేరు, అక్టోబర్ 23 : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం వేలేరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అజ్మీరా సురేశ్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. వేలేరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసు స్టేషన్ నిర్వహణ, నేరాల నియంత్రణ, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ఆయుధాల పనితీరు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజన్న, హెడ్‌కానిస్టేబుల్ సుందర్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామ పంచాయతీగా రామకృష్ణాపూర్

ఎల్కతుర్తి, అక్టోబర్ 23 : మండలంలోని కేశవాపూర్ అనుబంధ గ్రామంగా ఉన్న రామకృష్ణాపూర్‌ను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండలంలో జీపీల సంఖ్య 20కి చేరింది. రామకృష్ణాపూర్‌లో 115 ఇండ్లు ఉండగా, 417 మంది ఉన్నారు.

గ్రామస్తుల సంబురాలు..

రామకృష్ణాపూర్‌ను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు బుధవారం సంబురాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

గూడ్సు రైలు బోగీలో బొగ్గుకు నిప్పు

మంటలార్పిన ఫైర్ సిబ్బంది

కమలాపూర్, అక్టోబర్ 23 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో గూడ్స్ రైలు బోగిలోని బొగ్గుకు నిప్పంటుకోవడంతో బుధవారం హుజూరాబాద్ అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి నుంచి బొగ్గులోడుతో కాజీపేట వైపు గూడ్స్ రైలు బయలు దేరింది. బోగిలో మంటలు లేవడంతో అప్రమత్తమైన రైల్వే అధికారులు ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రైలును నిలిపి ఫైరింజన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఫైర్ అధికారులు శ్రీనివాస్, సందీప్, శివారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

జీవో 29 వెంటనే రద్దు చేయాలి

కేయూ లైబ్రరీ ఎదుట పీడీఎస్‌యూ నిరసన

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 23 : రాష్ట్రంలోని గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యర్థుల ఉద్యోగావకాశాలను దెబ్బతీసే జీవో 29 వెంటనే రద్దు చేయాలని, పాత జీవో 55 పునరుద్ధరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ఎదుట జీవో 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయ భేషజాలకు పోకుండా గ్రూప్-1 అభ్యర్థులతో చర్చలు జరపాలన్నారు. కాకతీయ యూనివర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు అశోక్, నరేశ్, చరణ్, వీరన్న, సూర్య, స్వాతి, పృథ్వీరాజ్, సంగీత, అనూష ఉన్నారు.

ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకురావాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 23 : ఆర్టీసీని లాభాలబాటలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీవీ మునిశేఖర్ అన్నారు. బుధవారం వరంగల్ రీజియన్ ప్రాంతీయ కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నిర్మించిన నూతన కాన్ఫరెన్స్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కరీంనగర్ జోన్‌లోని రీజినల్ మేనేజర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. కరీంనగర్ జోన్‌లోని రీజియన్లన్నీ లాభాల బాటలో నడవాలన్నారు. ఆరెపల్లిలోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సమావేశంలో వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను, వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ) భాను కిరణ్, వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఎమ్) మాధవ రావు, రవీందర్, అర్పిత పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమదేవరపల్లి, అక్టోబర్ 23 : ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం కాటన్ జిన్నింగ్ మిల్లు ఆవరణలో బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని జీఎం మారుపాటి రాంరెడ్డి ప్రారంభించారు. పత్తి తేమ శాతం 8 నుంచి 12వరకు వరంగల్ మార్కెట్ ధరకు లోబడి ఉంటుందన్నారు. నగదును సభ్యుల అప్పుల కింద ఖరీదు చేస్తామని వెల్లడించారు. సంఘ ఉపాధ్యక్షుడు ఆదాం పాల్గొన్నారు.

ధర్మసాగర్ కేజీబీవీ తనిఖీ

ధర్మసాగర్, అక్టోబర్ 23 : ధర్మసాగర్ కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని బుధవారం జడ్పీ సీఈవో విద్యాలత, ఎంపీడీవో అనిల్ కుమార్ తనిఖీ చేశారు. వంట గది, భోజనాన్ని పరిశీలించారు. మెనులో ఉన్న ప్రకారం భోజనం అందివ్వాలని సూచించారు. విద్యార్థుల హెల్త్‌కార్డులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యాలయానికి మంజూరైన పనులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇన్‌చార్జి ఎస్‌వో సువర్ణ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, అక్టోబర్ 23 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఈసీ సబ్ స్టేషన్ పరిధిలోని దర్గా 11కేవీ ఫీడర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దర్గా, హౌసింగ్ బోర్డు కాలనీ, బియాబానీనగర్, గాంధీనగర్, బీజేపీ క్వార్టర్స్, భీమ్‌నగర్, ఈపీఎఫ్ ఆఫీస్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నామన్నారు.

పోలీసులు నిజాయితీతో పనిచేయాలి

- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

పోలీస్ కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

ఆత్మకూరు, అక్టోబర్ 23 : పోలీసులు నిజాయితీతో పని చేయాలని, పోలీసు శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించారు. బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించారు. వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని పోలీసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను సీఐ సంతోశ్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లోని పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కనాటారు. ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, ఎస్సై పరమేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

VAAGDEVI COLLEGE OF ENGINEERING
Autonomous, Accredited by NAAC with Grade "A"
Approved by AICTE, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Khammam Road, Bollikunta, Warangal. (Telangana State)
M.TECH SPOT ADMISSION NOTIFICATION
SPECIALIZATIONS : STRUCTURAL ENGINEERING, THERMAL ENGINEERING, VLSI SYSTEM DESIGN, POWER ELECTRONICS, POWER SYSTEMS CONTROL AND AUTOMATION, CSE + AI, CYBER SECURITY
Applications are invited from the candidates, those who are not taken admission anywhere and qualified/not qualified in **TG PGECET-2024** for the left over seats for the Adademic Year 2024-25 on **30th October 2024** at **11:30 am** at our College campus.
Eligible candidates should attend with all original certificates and prescribed fee. The seats of those students, who have taken admission and not reported will stand cancelled. Such seats will be filled in the institutional Spot Admissions. Admissions will be made as per the guidelines given by the Convener, **TGPGECET-2024.**
Date: 24-10-2024 Sd/- **Secretary & Correspondent**
Contact No. 8886536969 www.vaagdevi.edu.in

26న అండర్-19 అథ్లెటిక్స్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 23 : ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-19 బాలబాలికల అథ్లెటిక్స్ ఎంపికలు ఈ నెల 26న నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 సెక్రటరీ, డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, లేటెస్ట్ బోనోఫైడ్, ఎస్ఎస్‌సీ మెమో జిరాక్స్‌లపై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపాల్ సంతకం చేయించుకొని, హనుమకొండలోని జేఎన్ఎస్‌లో హాజరుకావాలని కోరారు.

పటాకుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

ఎల్కతుర్తి, అక్టోబర్ 23 : దీపావళి పండగ సందర్భంగా పటాకుల దుకాణాలు నిర్వహించుకునే వ్యాపారులు తప్పకుండా అనుమతి తీసుకోవాలని సీఐ పులి రమేశ్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి, ముల్కనూర్, వంగర పోలీస్‌స్టేషన్ల పరిధిలో పటాకుల దుకాణాలను ఖాళీ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణం వద్ద వాటర్ డ్రమ్ములు, ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

మొరం టిప్పర్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి, అక్టోబర్ 23 : భీమదేవరపల్లి పెట్రోల్ బంకు వద్ద బుధవారం మొరం లోడుతో వెళ్తున్న టిప్పర్ బోల్తా పడిన ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం మేరకు.. ఓ కంపెనీకి చెందిన మొరం టిప్పర్ ఎల్కతుర్తి వైపు అతివేగంగా వెళ్తున్నది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన దంపతులు మేక కొమురయ్య, జయ ముల్కనూరు వైపు వెళ్తున్నారు. భీమదేవరపల్లి పెట్రోల్ బంకు వద్ద ముందు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని డ్రైవర్ తప్పించబోయి అదుపుతప్పి టిప్పర్ బోల్తాపడింది. ఆ శబ్దానికి ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో కొమురయ్య, జయకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో క్షతగాత్రులను హుస్నాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ బోల్తాపడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముల్కనూరు ఎస్సై సాయిబాబు టిప్పర్‌ను పక్కకు జరిపించారు.

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తా..

ఎంపీ డాక్టర్ కడియం కావ్య

కాజీపేట రైల్వేస్టేషన్‌లో సమస్యలపై అధికారులను ఆరా తీస్తున్న ఎంపీ కడియం కావ్య

కాజీపేట, అక్టోబర్ 23 : కాజీపేట రైల్వే జంక్షన్‌కు రైల్వే డివిజన్ హోదా కల్పించేందుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో